


# ఏయూ లుక్స్

తెలుగు వార పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం ఆంధ్రప్రదేశ్

**ANDHRA UNIVERSITY**

Accredited by NAAC With 'A' Grade

ISO 2001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in

aulooksvizag2019@gmail.com

ఫోన్: 0891-2844000

May 21-27, 2023

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Chief Editor Prof. K.Samatha | Publisher : Prof. V.Krishna Mohan

సంపుటి : 2 | సంచిక : 67 | పేజీలు : 8




# ఫార్మసీలో 82 మందికి ఉద్యోగాలు

**ఏయూ న్యూస్, మే:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఉద్యోగ నియామకాల పరంపరా కొనసాగుతొంది. ఇప్పటికే ఇంజనీరింగ్, సైన్స్, ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు ఉద్యోగ నియామకాల్లో రికార్డులు సృష్టించగా ఫార్మసీ కళాశాల విద్యార్థులు సైతం అదే బాటలో ఉద్యోగాలను అందిపుచ్చుకున్నారు. ఫార్మసీ కళాశాల సమావేశ మందిరం లో నిర్వహించిన అచీవర్స్ డే వేడుకల్లో ఏయూ వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి వారికి నియమాక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలోనే ఈ కార్యక్రమం అత్యంత భావోద్వేగా భరితంగా జరిగింది. కళాశాల పరిధిలో ఉద్యోగాలు సాధించిన 82 మంది విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో వీసీ నుంచి నియామక పత్రాలు అందుకున్నారు. తొలుత విద్యార్థుల తల్లిదండ్రులను వేదికపైకి ఆహ్వానించి, వారిని సత్కరించి, విద్యార్థి తమ తల్లి దండ్రుల పాదాలకు నమస్కరించి, ఆశీస్సులు తీసుకున్న తరువాత వీసీ ప్రసాదరెడ్డి వారి తల్లిదండ్రుల సమక్షంలోనే నిమాయక ఉత్తర్వులు అందజేశారు. ఉన్నతంగా ఎదిగిన ప్రతీ విద్యార్థి

తరువాయి 2 లో

# క్యాంపస్ బ్యూటీని పెంచండి



**వర్షాకాలం నాటికి విత్తనాలు సిద్ధం చేయండి**

**వర్సిటీ రహదారులు వెంబడి పూల మొక్కలు,**

**ఖాళీ ప్రదేశాల్లో వృక్షాలు పెంపకానికి బాటలు వేయండి**

**ఏయూ బ్యూటిఫికేషన్ వింగుకు వీసీ ప్రసాద్ రెడ్డి దిశా నిర్దేశం**

**హార్టికల్చర్ పార్కులో ఇండోర్ మొక్కల ఉత్పత్తిని ప్రారంభించిన వీసీ**



వివరాలు 4లో

# డిజిటల్ పాపులేషన్ క్లాక్ ఆవిష్కరణ

**ప్రతి 10 సెకండ్లకు దేశ జనాభా ప్రదర్శించునున్న క్లాక్**

**ఏయూ పాపులేషన్ సెంటర్ సేవలుపై డీజీ ప్రశంస**




వివరాలు 8లో

# ఏయూని సందర్శించిన నారాయణమూర్తి



**ఏయూ న్యూస్, మే:** ఆంధ్రవిశ్వవిద్యాలయాన్ని ప్రముఖ సినీ నటుడు, దర్శకుడు ఆర్.నారాయణ మూర్తి ఇటీవల సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో ఆయన మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు. అనంతరం ఏయూ అభివృద్ధి చేస్తున్న కె.వి గోపాల స్వామి ఆరుబయట రంగస్థలాన్ని పరిశీలించారు. చారిత్రక ప్రాధాన్యత కలిగిన ఈ ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంను పూర్తిస్థాయిలో ఆధునీకరించి, తీర్చిదిద్దుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. కళలకు, నాటక రంగాన్ని పెద్దపీట వేసే విధంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి పనిచేస్తున్నారన్నారు. ఆంధ్రవిశ్వకళాపరిషత్ పేరును సార్ధకత తీసుకువచ్చే విధంగా అధికారులు చేస్తున్న కృషిని మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ పాల్గొన్నారు.

# ఫార్మసీలో.. 82 మందికి ఉద్యోగాలు

## ఫార్మసీలోను రికార్డ్ స్థాయి ఉద్యోగాలు

## అచీవర్స్ డే లో తల్లిదండ్రుల ఆనందోత్సాహం

## మీ తల్లిదండ్రుల త్యాగాన్ని మరువద్దు... వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి



▶▶ మొదటి పేజీ తరువాయి

తిరిగి ఏయూ ప్రగతిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ సందర్భంగా తమ పిల్లలు నియామక పత్రాలు అందుకుంటున్న సమయంలో తల్లిదండ్రులు భావోద్వేగాలకు గురయ్యారు. తమ ఉన్నతి, జ్ఞానం ద్వారా పూర్వ విద్యార్థులు రానున్న రోజుల్లో వర్సిటీ ప్రగతిలో భాగస్వామ్యులు కావాలని ఈ సందర్భంగా పలువురు వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె. సమత, ఫార్మశీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వై.రాజేంద్రప్రసాద్, విభాగ ఆచార్యులు ఆచార్య గిరిజా శంకర్, ఆచార్య ముర శ్రీకృష్ణ, ఆచార్య శైలజ, ప్లేస్మెంట్ అధికారి వి.ఆర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. విభిన్న ప్రాంతాల్లో ఉన్నతంగా స్థిరపడిన పలువురు పూర్వ విద్యార్థులు తమ అభ్యున్నతికి ఏయూ ఫార్మసీ కళాశాల అందించిన సేవలను వర్చువల్ విధానంలో ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థులు, తల్లిదండ్రుల ఆనందోత్సాహాల మధ్య ఈ కార్యక్రమం ఆద్యంతం ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వారి తల్లిదండ్రుల కోసం ప్రత్యేకమైన విందును ఆంధ్ర విశ్వవిద్యాలయం యంత్రాంగం ఏర్పాటు చేసింది.

### ఏయూలో చదువు విజ్ఞత నేర్పింది



ఏయూ కాలేజ్ ఆఫ్ ఫార్మశీ లో ఎం.ఫార్మశీ ఫైనల్ ఇయర్ చదువుతున్నాను, నేను ఒంగోలు నుంచి వచ్చి ఏయూలో చదువు తున్నాను. ఏయూ లో చదువు విజ్ఞత నేర్పింది. మానాన్న మౌళాలి జాబ్ చేస్తున్నారు. అమ్మ నూర్జాహాన్ గృహిణి, నేను క్యాంపస్ లో అప్రంటీస్ కు ఎంపికయ్యాను.ఇసాయి ఫార్మా లో నెలకు 18 వేలు స్టైంఫండ్ ఇస్తారు. ఈ ఫార్మాలో ఎంపిక కావడం అదృష్టంగా బావిస్తున్నారు. ఏయూలో చదవడం వలనే నాకు ఈ అప్రంటీస్ షిప్ లభించింది. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి, మా ఫార్మా కళాశాల ఆచార్యులుకు అభినందనలు తెలియజేస్తున్నాను.

– ఎస్ భవన్, ఏయూ

### క్రమశిక్షన కలిగిన విద్య నేర్పించారు



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో కాలేజ్ ఆఫ్ ఫార్మాలో బి.ఫార్మశీ చదువుతున్నాను. ఫైనల్ ఇయర్ పూర్తి అయిన వెంటనే నాకు నక్కపల్లి హెట్రోలో జాబ్ లభించింది. నాకు చాలా సంతోషంగా ఉంది. అలాగే మా తల్లిదండ్రులు నాన్న స్వామినాయుడు అగ్రికల్చర్, అమ్మ అప్పలకోండ గృహిణి, నాకు హెట్రోలో నెలకు 20 వేల రూపాయలు వేతనంతో ఎంపిక కావడంతో ఎంతో సంతోషంగా ఉంది.

నాకు క్యాంపస్ ఎంపిక కు ఎంతో కృషి చేసిన ప్లేస్ మెంట్ ఆఫీసర్ శైలజ మేడమ్ కు, ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి గారికి ఇతర ఆచార్యులకు నా అభినందనలు.

– బి.తులసీ గౌరి

### ఏయూలో చదువు ఉపాధికి మార్గం



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో చదువే నాకు ఉపాధి కి మార్గం చూపించారు.నేను కాలేజీ ఆఫ్ ఫార్మాలో బి.ఫార్మశీ చదువుతున్నారు. మానాన్న రాజు బస్సు డ్రైవర్, అమ్మ భవాణి గృహిణి, నాకు ఫైజర్ లో అప్రటిషిప్ లభించింది. నెలకు 20 వేలు స్టైఫండ్ ఇస్తారు. నారు చాలా ఆనందంగా ఉంది. చదువు పూర్తియిన వెంటనే ఫైజర్ లో ఎంపిక కావడం అదృష్టంగా బావిస్తున్నాను. మా ఆచార్యులు అందరికి నా నమస్కారాలు తెలిజేస్తున్నాను.

– ఆర్ అనూష

### ఏయూలో నైపుణ్యంమే జాబ్ కారణం



ఆంధ్రవిశ్వవిద్యాలయంలో ఎం.ఫార్మశీ చదువుతున్నాను. నేను ప్రకాశం జిల్లా నుంచి వచ్చి ఏయూలో చదువుతున్నాను. ఫైనల్ ఇయర్ లో క్యాంపస్ ప్లేస్ మెంట్ ఏర్పాటు చేసారు. ప్లేస్ మెంట్ ఆఫీసర్ శైలజమేడమ్ గారు మాకు స్కిల్ ఇంప్రూవ్‌మెంట్ అయ్యే విధంగా శిక్షణ ఇచ్చారు. నేను హెట్రో ఫార్మా కంపినీలో అప్రటిషిప్ కు ఎంపికయ్యాను. నాకు నెలకు 22 వేల రూపాయలు స్టైఫండ్ ఇస్తారు. మా నాన్న గారు టీచర్, అమ్మ గృహిణి, నేను ఏయూ లో చదువు పూర్తి చేసిన వెంటనే నాకు అప్రటిషిప్ కు ఎంపిక కావడం ఆనందంగా ఉంది.

– పి.వి నాయక్,











## నైపుణ్యంపై శిక్షణ అందించారు



నేను ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్‌లో ఫార్మా కోర్సు చివరి సంవత్సరం చదువుతున్నాను. విశాఖపట్నంలోని ఈక్విటీ సొల్యూషన్స్‌లో క్యాంపస్ ప్లేస్‌మెంట్ వచ్చింది. మా ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ శైలజా మేడం, వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి గారు, ప్రిన్సిపాల్ గారు మా ఉపాధ్యాయులు మాకు చాలా ప్రోత్సాహాన్ని అందించారు మరియు మాకు నైపుణ్యంపై శిక్షణ ఇచ్చారు. ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలో ముందుగానే గైడెన్స్ ఇచ్చారు. ఈక్విటీ సొల్యూషన్స్‌కు నెలకు 30 వేల రూపాయల జీతం లభిస్తుంది. ఏయూలో చదవడం వల్ల నాకు మంచి ప్లేస్‌మెంట్ వచ్చింది, నేను చాలా సంతోషంగా ఉన్నాను.

**- ఆర్. వాగ్దేవి**

## క్యాంపస్‌లో ఎంపికయ్యాను..



నేను ఆంధ్రా యూనివర్శిటీలో కాలేజ్ ఆఫ్ ఫార్మసీ చివరి సంవత్సరం బి'ఫార్మసీ చదువుతుండగా క్యాంపస్‌లో ఎంపికయ్యాను. ఫైజర్‌లో అప్రెంటిస్‌షిప్ కోసం ఎంపికైన తర్వాత రూ. 20,000 జీతం. ప్లేస్ మెంట్ ఆఫీసర్ డాక్టర్ శైలజా మేడమ్ క్యాంపస్ ఇంటర్వ్యూలు ఎలా చేయాలో ముందుగా వివరించారు. కోర్సు పూర్తయిన వెంటనే అప్రెంటిస్‌షిప్‌కు ఎంపికైనందుకు సంతోషంగా ఉంది. మా ఉపాధ్యాయులతో పాటు విసి ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి గారు ప్రోత్సాహం వీసీ సర్‌కి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

**- ఎస్.మానస**

## 2.2 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యాను..



ఏయూలో చదవడం అదృష్టంగా నేను ఆంధ్రా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాలో ఎం.ఫార్మశీ చదువుతున్నాను. చివరి సంవత్సరం పూర్తయిన తర్వాత నేను క్యాంపస్ ప్లేస్‌మెంట్ నోపింక్ బయోసైన్స్‌కు రూ. 2.2 లక్షల వార్షిక వేతనంతో ఎంపికయ్యాను. మాకు నైపుణ్య శిక్షణలో శిక్షణ ఇచ్చారు. తరగతుల బోధన చాలా బాగుంది. ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మాకు నైపుణ్య శిక్షణ ఇచ్చారు. మాకు ప్లేస్‌మెంట్ అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్న వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి గారికి అభినందనలు.

**- కె.శైలజ**

## రెండు ఉద్యోగాలకు ఎంపిక



నేను ఏయూ ఫార్మా కళాశాలలో బి. ఫార్మసీ చదువుతున్నాను. నాకు ఫైజర్‌లో ఉద్యోగం వచ్చింది. హెట్రో లో కూడా ఎంపికయ్యాను. తరగతుల్లో చదువుతోపాటు మంచి ల్యాబ్ క్యాంపస్‌లో సౌకర్యాలు కూడా కల్పించారు. నైపుణ్యంతో కూడిన శిక్షణ అందించారు. నెలకు రూ 20,000 జీతం. హెట్రో లోను, ఫైజర్‌లో సంవత్సరానికి రూ 3.5 లక్షలు జీతం, అలాగే ప్లేస్‌మెంట్ ఆఫీసర్ శైలజా మేడమ్ ఇంటర్వ్యూలను ఎలా ఎదుర్కోవాలో చెప్పారు. ప్రిన్సిపాల్, వైస్ ఛాన్సలర్ మాకు ఎంతో ప్రోత్సాహం అందించారు. క్యాంపస్ ప్లేస్‌మెంట్ కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. నేను వారిని అభినందిస్తున్నాను.

**- జె.యజ్ఞ,**



# తల్లిదండ్రుల త్యాగాన్ని మరువకండి

**రంగుల ప్రపంచం ప్రలోభాలకు ప్రభావితం కాకండి**

**తొలి రెండేళ్ల ఉత్తమ నడవడికే.. మీ భవిష్యత్ కు పూలబాట వేస్తుంది**

**ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు వీసీ దిశ నిర్దేశం**




**ఏయూ న్యూస్, మే:** జన్మనిచ్చి, విద్యాబుద్ధులు నేర్పించి, నేడు ఉద్యోగ సాధన ద్వారా మీ జీవితాన్ని ఉన్నతంగా నిలిపిన తల్లిదండ్రుల త్యాగాన్ని ఎప్పుడూ మరువ వద్దని వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి ఫార్మా లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు సూచించారు. పిల్లల అభ్యున్నతిలో తల్లిదండ్రుల త్యాగాలు వెలకట్టలేనివన్నారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రుల ప్రాధాన్యతను తెలియజేసేందుకే ఆంధ్ర విశ్వవిద్యాలయం ఒక కొత్త సాంప్రదాయానికి తెరతీసిందన్నారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో వారి తల్లిదండ్రులను సత్కరించరింప చేయడం ద్వారా వారి ప్రాధాన్యతను తెలియజెప్పే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అమ్మ నాన్నలు, ఇల్లు, కళాశాల, అధ్యాపకులు, స్నేహితులు ఇదే ప్రపంచంగా ఇప్పటివరకు జీవితాన్ని గడిపిన విద్యార్థులు నేడు బయట ప్రపంచంలోకి అడుగుపెడుతున్నారన్నారు.

బయట రంగుల ప్రపంచంలో పరిస్థితులు ఇప్పటివరకు విద్యార్థులు చూసిన విధంగా ఉండవన్నారు. ఆపద ఏ వైపు నుంచి ఎలా వస్తుంది, ఎవరిని నమ్మొచ్చు, ఎవరిని నమ్మకూడదు, ఏది చేయొచ్చు, ఏది చేయకూడదు అనే సమస్యలు ఎదురవుతాయన్నారు. అందుకే వేసే ప్రతి అడుగులోను అప్రమత్తత ఉండాలన్నారు. ఉద్యోగం సహకారం కావడంతో స్వేచ్ఛ, ఆర్థిక భరోసా ప్రతి విద్యార్థికి లభిస్తాయన్నారు. దీన్ని ఆసరాగా చేసుకుని రంగుల ప్రపంచంలో ప్రలోభాలకు లోనైతే తరువాత జీవితం అంధకారం అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యోగం సాధించిన తొలి రెండేళ్లు పూర్తి అప్రమత్తత గా ఉండాలన్నారు. ఈ రెండేళ్లు ఉద్యోగిగా ఉంటూ సాగించిన మంచి నడవడిక తరువాత మీ 50 ఏళ్ల భవిష్యత్తుకు పూలబాట వేస్తుందన్నారు. రోజు అమ్మ నాన్నలతో మాట్లాడటం తో పాటు రోజువారి దినచర్య వారితో చర్చించాలన్నారు.

ఏ దశలోను మీ వ్యక్తిత్వాన్ని, సామర్థ్యాన్ని ఎవరి ముందు తగ్గించుకోవద్దని వీసీ విద్యార్థులకు సూచించారు. ప్రతి ఫెయిల్యూర్ నుంచి నేర్చుకునే తత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. దాదాపు వందేళ్ళ ప్రస్థానం కలిగిన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇప్పటి విద్యార్థుల తాత, ముత్తాతలను సైతం విద్యావంతులుగా తీర్చిదిద్దిదన్నారు. ఇంతటి ఖ్యాతి పొందిన విశ్వవిద్యాలయాన్ని ఈ ప్లానెట్ ఉన్నంతకాలం పరిరక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులదేనన్నారు. దేశంలో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఐఐటీలు, ఐఐఎంల కంటే ముందు నుంచే ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉన్నత విద్యా ఫలాలను దేశానికి అందించిందన్నారు. ఇంతటి ఖ్యాతి పొందిన ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకున్న విద్యార్థులంతా ఈ విశ్వవిద్యాలయం అభివృద్ధిలోను, ప్రతిష్టాత్మక కార్యక్రమాల్లోనూ నిత్యం భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.









# క్యాంపస్ బ్యూటీని పెంచండి

**ఏయూ న్యూస్, మే:** ఆంధ్రవిశ్వవిద్యాలయంలో బ్యూటిఫికేషన్‌ను పెంపొందించాలని, అందుకు అనుగుణంగా త్వరితగతిన ప్రణాళికలు సిద్ధం చేయాలని వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి వర్సిటీ బ్యూటిఫికేషన్ వింగ్ ను సూచించారు. ఇంటర్నేషనల్ బయోలాజికల్ డైవర్సిటీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇటీవల ఏయూ హార్టికల్చర్ పార్కును ఆయన సందర్శించారు. ఏయూ శానిటేషన్ అండ్ బ్యూటిఫికేషన్ డీన్ ఆచార్య వీర్రాజు ఆధ్వర్యంలో ఔషధ, ఇండోర్ అలంకరణ, నీడనిచ్చే మొక్కల ఉత్పత్తిని ప్రారంభించారు. ఇందుకోసం ప్రత్యేకంగా నారుమడులను సిద్ధం చేశారు. పార్కు సందర్శనలో భాగంగా వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి ఆయా నారుమడుల్లో నాట్లు వేశారు. ఏయూ ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై వీసీ సమక్షంలో వివిధ రకాల ఇండోర్ మొక్కల ఉత్పత్తికి నాట్లు వేశారు. అనంతరం వీసీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ వర్సిటీని బ్యూటిఫుల్ క్యాంపస్ గా మార్చేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని బ్యూటిఫికేషన్ డీన్ ఆచార్య వీర్రాజు, సిబ్బందికి సూచించారు. వర్షాకాలం ప్రారంభం అయ్యే సమయానికి వర్సిటీలో ప్రణాళికా బద్ధంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం కావాలన్నారు. వర్సిటీలో పచ్చదనాన్ని రెట్టింపు చేసే విధంగా బ్యూటిఫికేషన్ వింగ్ ప్రణాళిక ఉండాలని వీసీ సూచించారు. రహదారుల వెంబడి పూల మొక్కలు, వర్సిటీలోని ఖాళీ స్థలాల్లో వృక్షాలు పెంచే విధంగా ప్రణాళిక ఉండాలన్నారు. పక్షులకు ఆశ్రయం ఇస్తూ, ఆహ్లాదాన్ని పంచే విధంగా ఉండే మొక్కలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. భవనాలకు సమీపంలో కాకుండా దూరంగా మొక్కలను నాటి, వాటిని సంరక్షించాలన్నారు. వర్సిటీలో వృక్షాలు పెంచడానికి అనువైన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, ప్రణాళికా బద్ధంగా వృక్షాల పంపకానికి బాటలు వేయాలన్నారు. ఈ మొక్కలు నాటే క్రతువులో విద్యార్థులను పెద్ద ఎత్తున భాగస్వాములు చేయాన్నారు.

వర్సిటీకి అవసరమైన మొక్కలను వర్సిటీలోనే సొంతంగా తయారు చేసే విధంగా బ్యూటిఫికేషన్ వింగ్ చర్యలు చేపట్టాలని సూచించారు. వర్సిటీ స్వయంగా అభివృద్ధి చేస్తున్న నర్సరీలో పలు మొక్కలు, వాటి ప్రత్యేకతలను వీసీ తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ప్రిన్సిపాల్స్ ఆచార్య ఏ. నరసింహా రావు, వి. విజయలక్ష్మి, టి. శోభశ్రీ, బ్యూటిఫికేషన్ డీన్ డాక్టర్ జి. వీర్రాజు, డాక్టర్ జె.ప్రకాశరావు, శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు. వర్సిటీ ఆచార్యులు, విద్యార్థులు, పరిశోధకులు హాజరయ్యారు.



## ఔషధ మొక్కల ఉత్పత్తికి శ్రీకారం

ఆంధ్ర విశ్వవిద్యాలయం బ్యూటిఫికేషన్ వింగ్ ఇప్పటికే పెద్ద ఎత్తున ఔషధ మొక్కల ఉత్పత్తికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా పలు నర్సరీలు ఇప్పటికే అభివృద్ధి చేసి విద్యార్థుల ద్వారా నారు ఉత్పత్తికి కృషి చేస్తున్నారు. వర్సిటీ లోని అనేక వృక్షాల నుంచి విత్తనాలను సేకరించి వాటిని ఖాళీ ప్రదేశాల్లో విత్తడం ద్వారా వర్సిటీలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారు. ఔషధ మొక్కలైన వావిలి, ఇన్సులిన్ ప్లాంట్, అడ్డసారం, నిమ్మ గాడి, పోడపత్రి, అశ్వగంధ, అవెన్యూ చెట్లు, వేపా, నేరేడు, బాదం, మామిడిని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నట్లు ఏయూ బోటనీ ఆచార్యుడు డాక్టర్ ప్రకాశ్ రావు వెల్లడించారు. దీంతో పాటు అలంకార మరియు పుష్పించే మొక్కలైన గుడి చెట్టు, ఇక్సోరా, బౌగెన్విల్లా, క్రోటన్, చైనీస్ పామ్ డ్రాసెనా, అరాలియా తదితరు మొక్కలను వర్సిటీలో ఉత్పత్తి చేస్తున్నట్లు, ఇందుకు అవసరమైన కసరత్తు జరుగుతున్నట్లు ప్రకాశరావు వెల్లడించారు. వర్సిటీ వీసీ ప్రసాద్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా క్యాంపస్ బ్యూటిఫికేషన్ లో బోటనీ విభాగం భాగస్వామిగా నిలుస్తున్నట్లు వెల్లడించారు.

















## ఏయూలో ఘనంగా జీవ వైవిధ్య పరిరక్షణ దినోత్సవం



**ఏయూ న్యూస్, మే :** ప్రతి జీవిని కాపాడే బాధ్యత మానవులపై ఉందని సెంటర్ ఫర్ ఉమెన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ఉష పిలుపునిచ్చారు. ప్రపంచ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా సోమవారం ఏయూ ఆర్ట్స్ కళాశాల వద్ద వైజాగ్ ఎన్జీవోస్ ఫోరంతో కలసి జీవ వైవిధ్య పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పిచ్చు కల గూళ్లు, పక్షులకు నీరు పెట్టే పాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉష మాట్లాడుతూ అనేక జాతుల జీవులు అంతరించి పోతున్నాయని వాటిని సంరక్షించాల్సిందేనన్నారు. ప్రపంచ వ్యాప్తంగా మే 22న అనేక దేశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తు న్నారని, మనం కూడా అందులో భాగస్వాములు కావాలని విద్యార్థుల భాగస్వామ్యంతో ఈ కార్య క్రమం నిర్వహించామన్నారు. బయోడైవర్సిటీ బోర్డ్ రీజనల్ కోఆర్డినేటర్ జానకీరామ్ మాట్లాడుతూ జీవ వైవిధ్య పరిరక్షణ మన బాధ్యత అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అంతరిస్తున్న జీవజాతులను, ప్రస్తుతం ఉన్న జీవజాతులను కూడా కాపాడుకోవాల్సిన బాధ్యత మానవాళిపై ఉందన్నారు. వైజాగ్ ఎన్ జీవోస్ ఫోరం కార్యదర్శి ప్రజ్ఞాన్ కుమార్ మాట్లా డుతూ జీవవైవిధ్యాన్ని పరిరక్షించడానికి స్వచ్ఛంద సంస్థలు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ టీమ్ ప్రతినిధి జె.వి. రత్నం, సిఫా సంస్థ ప్రతినిధి భాస్కరరావు, సోషల్ వర్కర్ రామ, స్వచ్ఛ ప్రియ సంస్థ ప్రతినిధి అను రాధ, సోషల్ వర్క్, ఆంత్రోపాలజీ, హిస్టరీ విద్యా ర్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రిజిస్ట్రార్‌తో నావికాదళాధికారి భేటీ



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని సోమవారం వెస్టర్న్ నేవల్ కమాండ్ సీనియర్ అధికారి కమాండర్ ఎ.పి.సింగ్ సందర్శించారు. రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ తో మర్యాద పూర్వకం గా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏయూతో అవ గాహన ఒప్పందం అంశాలపై చర్చించారు. డిఫెన్స్ ట్రైనింగ్ సెంటర్ నుంచి క్రెడిట్ బదిలీ దరికి ఆధారంగా నావికులకు బీఏ(హెస్ఆర్ఎం) డిగ్రీలు అందించడం, పీజీ హెచ్ఐర్ఎం డిగ్రీలను అందించే దిశగా చర్చించారు. మాజీ సైనికోద్యోగులకు పునరా వాస కల్పనకు ఈ డిగ్రీలు ఎంతో ఉపయుక్తంగా నిలుస్తున్నాయన్నారు. అదే విధంగా లాటరెల్ ఎంట్రీ విధానంలో బీటెక్ కోర్సులు చేసేలా సాధ్యాసా ధ్యాలను చర్చించారు. ఏయూతో భారత నావికాదళం అనుబంధం ఎంతో విశిష్టమైనదన్నారు. సైనికోద్యోగుల ఉన్నత విద్య లక్ష్యాలను నెరవేర్చడంలో ఏయూ అందిస్తున్న సహకారాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్, పాల్గొన్నారు.

## తెలుగులో ఆర్.రాములకి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పరిశోధన చేసిన ఆర్.రాములకి పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంబర్‌లో రావాడ రాములకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందలు తెలిపారు. విభాగం హెడ్ ఆచార్య జె అప్పారావు పాల్గొన్నారు.

## తెలుగులో సత్యభగవాన్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగు విభాగంలో పరిశోధన చేసిన ఎస్. సత్యభగవాన్‌కు పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంబర్‌లో సత్యభగవాన్‌కు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందలు తెలిపారు. విభాగం హెడ్ ఆచార్య జె అప్పారావు పాల్గొన్నారు.

## కామర్స్ మేనేజ్‌మెంట్‌లో ఎ.పావన్ కుమార్‌కు డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం రాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ కామర్స్, కామర్స్ మేనేజ్‌మెంట్ లో పరిశోధన చేసిన ఎ. పావన్ కుమార్ ఏయూ పిహెచ్‌డి అవార్డులభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో పావన్ కుమార్ కు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినంధనలు తెలిపారు. ఆచార్య పి. వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో పావన్ కుమార్ విజయవంతంగా పరిశోధన చేసారు. కామర్స్ మేనేజ్ మెంట్ లో పరిశోధన చేస్తున్న విద్యార్థులు, పరిశోధకులు, ఆచార్యులు, అభినందనలు తెలిపారు.

## ఈ వారం డాక్టరేట్లు

### కంప్యూటర్ ఇంజనీరింగ్ లో శారదలక్ష్మి కి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :**ఆంధ్రవిశ్వవిద్యాలయం డిపార్ట్ మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగంలో పరిశోధన చేసిన జమ్మి శారదలక్ష్మికి ఏయూ డాక్టరేట్ లభిచింది. ఆచార్య కె. నాగేశ్వరరావు ల పర్యవేక్షణలో విజయవంతంగా పరిశోధన చేసారు. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి ఛాంబర్‌లో శారదలక్ష్మికి పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు.

### రసాయన శాస్త్రంలో అరుణకుమారికి డాక్టరేట్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆఫ్ సైన్స్ లో రసాయనశాస్త్ర విభాగంలో పరిశోధన చేసిన ఎ.అరుణ కుమారికి ఏయూ పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన ఛాంబర్‌లో అరుణకుమారికి పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విభాగం ఆచార్యులు, పరిశోధకులు అభినందించారు.

### సంస్కృతంలో రవితేజకి డాక్టరేట్




**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కాలేజ్ ఆర్ట్స్ అండ్ కామర్స్ విబాగం సంస్కృతంలో పరిశోధన చేసిన పి. రవితేజకు సంస్కృతంలో పిహెచ్‌డి అవార్డు లభించింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి చాంబర్‌లో రవితేజకు పిహెచ్‌డి ప్రొసీడింగ్ అందించి అభినదనలు తెలిపారు.

## అంతర్జాతీయ సహకార మాస్టర్స్ ప్రోగ్రామ్‌లు



**ఏయూ న్యూస్, మే:** ఆంధ్రా యూనివర్శిటీ అమెరికన్ యూనివర్సిటీలతో కలిసి రెండు ప్రతిష్టాత్మక అంతర్జాతీయ సహకార మాస్టర్స్ ప్రోగ్రామ్‌లను ప్రారంభించింది. దీనికి సంభందించిన వివరాలను వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పీవీజీడీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. స్రాంటన్ యూనివర్సిటీలో రెండేళ్ల ఎంఎస్ బిజినెస్ అనలిటిక్స్‌ను ఆంధ్రా యూనివర్సిటీలో ఆన్‌లైన్‌లో ఏడాది, యూఎస్‌ఏలో ద్వితీయ సంవత్సరం చదివే సరికొత్త కార్యక్రమం అన్నారు. ఎంఎస్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌ను మిస్సోరీ స్టేట్ యూనివర్శిటీతో సంయుక్తంగా అందిస్తున్నారు, ఇక్కడ విద్యార్థులు ఆంధ్రా యూనివర్సిటీలో ఆన్‌లైన్‌లో మొదటి సంవత్సరం మరియు యుఎస్‌ఎలో రెండవ సంవత్సరం చదువుతారు. రెండూ ఎస్‌టిఇఎం కోర్సులు కాబట్టి, విద్యార్థులు ఎంఎస్ కోర్సులు పూర్తయిన తర్వాత మూడేళ్లపాటు ఓపిటి అర్హులు. వారు యుఎస్‌ఎలో పని చేయవచ్చు. ఆసక్తిగల విద్యార్థులు మరిన్ని వివరాల కోసం ప్రొఫెసర్ ఇఎన్ ధనంజయరావు, డీన్, ఇంటర్నేషనల్ అఫైర్స్ కార్యాలయం వ్యక్తిగతంగా లేదా ఏ వాట్సాప్ 9440191968ను సంప్రదించవచ్చు.

## విద్యా బోధన చేయడం అదృష్టం




**ఏయూ న్యూస్, మే:** విద్యాబోధన చేయడం ఒక అదృష్టంని ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటి ప్రాంతీయ అధికారి డాక్టర్ ధర్మారావు అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఐఎస్‌ఇ లో బిఇడి విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రశంగించారు. ఉపాధ్యాయులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్లి పాఠశాలల్లో పాఠాలు బోధన చేస్తారని పేద బడుగు బలహీన వర్గాల పిల్లలను విద్యావంతులు చేయడం ఉపాద్యాయుని అదృష్టంని విద్యా ధానం చేయడం చాలా గోప్పవిషయంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ ఐఎస్‌ఇ విభాగం ప్రిన్సిపాల్ ఆచార్య టి. శోభశ్రీ అధ్యక్షత వహించగా, ఎడ్యుకేషన్ విభాగం హెడ్ ఆచార్య టి.షారోన్‌రాజు, ఆచార్య నాగరాజకుమారి, తదితరులు పాల్గోన్నారు. ఆనంతరం డాక్టర్ ధర్మారావును ఘనంగా సత్కరించారు.




## మర్యాదపూర్వక కలయిక



**ఏయూ న్యూస్, మే:** ఆంధ్రవిశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ని వైఎస్ఆర్సీపీ అనుబంధ మహిళా విభాగం జోనల్ ఇంచార్జి పీలా వెంకట లక్ష్మి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ఆమె ప్రశంసించారు. ఇటీవల నిర్వహించిన ఉద్యోగ విజయోత్సవం నూతన సంస్కృతికి నాంది పలికిందన్నారు. తల్లిదండ్రుల సమక్షంలో ఉద్యోగ నియామపత్రాలను అందించడం, విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించడం. వంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహించి ఏయూ ఆదర్శంగా నిలచిందన్నారు.

## శాంతి యుత సమాజం లక్ష్యం



**ఏయూ న్యూస్, మే:** శాంతి యుత సమాజం లక్ష్యంతో పనిచేస్తున్న మానవతా ఏరియా యూనిట్‌ను ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాద రెడ్డి అభినందించారు. యూనిట్ వార్షిక డైరీ (రాష్ట్ర స్థాయి)ని ప్రచురించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి. ప్రసాద రెడ్డి ఛాంబర్‌ను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మానవతా ఏయూ ఏరియా యూనిట్ సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని సేవలందిస్తున్నారన్నారు. ఆచార్య వి.కృష్ణమోహన్, చైర్మన్ ఆచార్య సుదర్శన్ రావు, వైస్ చైర్మన్ ఆచార్య బి.సుధాకర రెడ్డి, మానవతా ఏయూ ఏరియా అధ్యక్షుడు ఆచార్య కె.పరమేశ్వరరావు, కార్యనిర్వాహక సభ్యుడు ఆచార్య టి.వి.కృష్ణ, డా.కె.రాజశేఖర్, డాక్టర్ వి.వి. ఎస్.రామకృష్ణ, ఎయు ఇసి సభ్యులు ఆచార్య టి.శోభాశ్రీ, డాక్టర్. కృష్ణమంజరి. తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సదస్సు పోస్టర్ ఆవిష్కరణ



**ఏయూ న్యూస్, మే:** ద్రవరూప స్ఫటికాలు అనే అంశం పై 30వ జాతీయ సదస్సుకు సంబందించిన పోస్టర్‌ను ఏయూ వి.సి. ఆచార్య పి.వి.జి.డి. ప్రసాదరెడ్డి ఆయన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇండియన్ లిక్విడ్ క్రిస్టల్ సొసైటీ మరియు ఏయూ ఫిజిక్స్ విభాగం సంయుక్తంగా ఈ సదస్సును నవంబర్ నెల 2వ తేదీ నుండి 4వ తేదీ వరకు ఏయూలో నిర్వహించనున్నట్లు విసి ప్రసాదరెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో రెక్టర్ ఆచార్య కే.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణ మోహన్, ప్రిన్సిపల్స్ ఆచార్య కె.శ్రీనివాసరావు, ఆచార్య టి.శోభశ్రీ మరియు పిజిక్స్ విభాగాదిపతి డి.బీ.వెంకటాద్రి, ఆచార్య ఎస్.శ్రీనివాసరావు, సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం .రామక్రిష్ణ నాంచర రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రిజిస్ట్రార్



**ఏయూ న్యూస్, మే :** ఆంధ్రవిశ్వవిద్యాలయం కామర్స్ మేనేజ్మెంట్ విభాగంలో జరుగుతున్న పరీక్షలను రిజిస్ట్రార్ ఆచార్య వి.కృష్ణమోహన్ మంగళవారం పరిశీలించారు. విభాగంలో జరుగుతున్న ఎంబిఏ రెండవ సెమిస్టర్ పరీక్షలను ప్రశాంత వాతావరణంలో, పటిష్టంగా నిర్వహించడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో విభాగాధిపతి ఆచార్య జాలాది రవి తదితరులు పాల్గొన్నారు.


## నైపుణ్యంపై విద్యార్థులు పట్టు సాధించాలి



**ఏయూ న్యూస్, మే:** విద్యార్థులు నైపుణ్యం పై పట్టు సాదించాలని ఏయూ వ్యాయామ విద్యా విబాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ అన్నారు. ఎంపిఇడి ద్వితీయ సెమిస్టర్, సెలవులు నేపథ్యంలో విద్యార్థులతో ఆచార్య ఎన్ విజయ మోహన్ పలు సూచనలు తెలియజేస్తూ ఈ శెలవుల్లో క్రీడలకు ఇచ్చిన ఎసైన్ మెంట్స్ పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రతి విద్యార్థి కాలయాపన చేయకుండా ఈ సెలవుల్లో డిఎస్సీకి ప్రిపేర్ కావాలన్నారు. ముఖ్యంగా సెంట్రల్ సిలబస్ కు సంబందించిన పాఠ్యాంశం పై పట్టు సాదించాల న్నారు. అలాగే డిఎస్సీలో ఫిజికల్ ఫిట్ నెస్ టెస్ట్ ఉంటుంది. అందరూ ప్రతిరోజు సాదన చేయాలని సూచించారు. ఆంధ్రవిద్యాలయంలో ఎంపిఇడి కోర్సుకు అడ్మిషన్స్ సాదించడం చాలా అదృష్టంని విద్యార్థులు అంతా ఇక్కడ ఉన్న మౌళిక సదుపాయాలు వినియోగించుకోవాలన్నారు. ఈసందర్భంగా ఏయూ వ్యాయామ విద్యా విబాగం పరిశోధకులు సూర్య ,ఉదయ్, శివ, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గోన్నారు.

# అంతర్జాతీయ వలస పక్షుల దినోత్సవం













**ఏయూ న్యూస్, మే:** వలస పక్షుల పరిరక్షణపై దృష్టిసారించే లక్ష్యంతో ప్రపంచ వలస పక్షుల దినోత్సవం ప్రతి ఏడాది మే 13, అక్టోబర్ 14 న నిర్వహిస్తారు. అంతర్జాతీయ వలస పక్షుల దినోత్సవం 2006 నుంచి ప్రపంచ వ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. వలస పక్షులు ఈ నాటిది కాదు మిలియన్స్ సంవత్సరాలు బట్టి వలస పక్షులు ప్రయాణం చేస్తున్నట్లు పరిశోధన లో తేలింది. వలస పక్షులు విదేశాల్లో శీతాకాలం నుంచి తప్పించుకోవడానికి తమ స్థానిక ప్రదేశం కాకుండా ప్రపంచలోని ఇతర ప్రాంతాలకు వెళ్లే పక్షులు, వలస పక్షులుగా పిలుస్తారు. ఆసియా ఖండంలో చిత్తడి నేలలు నీరు గడ్డలుగా మారడంతో పక్షల జీవనం మారిపోవడంతో పక్షులు ఆహారం కోసం వలసలుసాగిస్తాయి. ముఖ్యంగా వలస పక్షులు రోజ్ ఫ్యాక్సర్స్ యూరప్ నుంచి భారతదేశానికి వస్తాయి. వార్బ్లర్స్ సుదీర్ఘ ప్రయాణం చేస్తాయి. బాతులు, వాదర్లు, చిత్తడి నేల పక్షులు, రాత్రి పూట ప్రయాణించే కూట్‌లు, బిటర్న్లు, స్నిప్‌లు, ఇసుక పైపర్లు, వంకరలు, వార్బ్లర్స్ ఫ్లేమింగోలు, ప్లోవర్లు, గల్స్, టెర్న్లు అనేక జాతులు వలసలు సాగిస్తాయి. కూకూస్, స్వేలోస్, తదితర పక్షులు ఉన్నాయి. గాడ్ విట్ అనే పక్షినానాఫ్ గా ఎగిరి 10,200 కిలోమీటర్లు ప్రయాణం సాగిస్తుంది. అలాగే సముద్రపక్షులు సుదీర్ఘ వలసలు సాగిస్తాయి కొన్ని పక్షి జాతులు ఆహార లభ్యత తగ్గడం వలన ప్రతికూల వాతావరణ నివారించడానికి వలసలు చేపడతాయి. భారతదేశానికి వచ్చే పక్షులు సెంట్రల్ నార్త్ ఏసియా ఈస్టర్న్ ఏసియా, యూరప్, ఈస్ట్ యూరప్ నుంచి, రష్యా, సైబీరియా తదితర ప్రాంతాల నుంచి వస్తాయి. ముఖ్యంగా చిన్న బాతులు, రేడర్స్, సైబీరియన్ క్రేన్లు, గ్రేటర్ ఫ్లెమింగోలు, కామన్ టీల్స్, ఎల్లో వాగ్టాయిల్స్ వైట్ ఒక సారి ఒక ప్రదేశం నుంచి వాగ్ టైయిల్స్ నార్తర్న్ షావెలర్స్, పెలికాన్స్ వుడ్ సాండ్ పైపర్స్, గ్రీన్ సాండ్ పైపర్స్, స్విఫ్ట బ్లాక్ టెయిల్డ్, గాడ్విట్స్, మచ్చల రడ్‌ంక్లు నీలి గొంతులు, పిపిట్లు, నలుపు నాపెడ్ ఓలియోల్స్ వంటి పక్షిజాతులు ప్రయాణం చేస్తాయి. వలస పక్షులు సూర్యుడు పగటి పూటనావిగేట్ చేయడానికి ఉపయోగించు కుంటాయి. రాత్రిపూట ఎగిరే పక్షులు, నక్షత్ర రాశులనుబట్టి నైట్ ఫ్లైయర్‌లు రాత్రుళ్లు వలస ప్రయాణం చేస్తాయి. ఈ పక్షులు నక్షత్రాల సమూహాలు రాత్రి ఎగిరే పక్షుల నావిగేషన్ కు ఉపయోగించుకుంటాయిని శాస్త్రవేత్త జువాలజీ సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ బి. భరతలక్ష్మి తెలిపారు.

**ప్రమాధాలు :** వలస పక్షులు దూర ప్రయాణాలు చేస్తూ చాలా వరకు ప్రమాదాలకు గురిఅవుతున్నాయి. స్కైస్కాపర్లు, సెలఫోన్ టవర్లు, విండ్ మిల్లులు, ఎతైన భవనాల గ్లాస్‌డోర్‌లు, ప్రకాశవంతమైన లైట్లు వలన కనిపించక ప్రమాధాలకు లోనవుతున్నాయి. ప్రకాశవంతమైన లైట్లు పక్షులు కాంతి ప్రతిబింబాన్ని గుర్తిచలేవని వీటి వలన ప్రతి ఏడాది లక్షల పలస పక్షులు ప్రమాధాలకు లోనవుతున్నట్లు శాస్త్రవేత్త ఆచార్య భరతలక్ష్మి తెలిపారు.

**సురక్షితంగా ఉంచుదాం :** ప్రపంచ వలస పక్షుల దినోత్సవం పురస్కరించుకుని వలస పక్షులకు స్వచ్ఛమైన నీటిని అందించే విధంగా ప్రణాళికలు రూపోందించాల్సి ఉంటుంది. పక్షుల మనగడకు ప్రమాధాలు జరగకుండా కాపాడాల్సి ఉంది. నీటి వనరులు రక్షించడం, సరస్సులు, నదులు, ప్రవాహాలు, చెరువులు, లోతట్టు తీర ప్రాంత చిత్తడి నేలలు అనుబంధిత ఆవాసాలు జల పర్యావరణ వ్యవస్థలను రక్షించడం వలస పక్షులకు నీటి ప్రాముఖ్యత నీటిపై ఆధారపడి జీవించే జీవరాసులును కాపాడాల్సిన అవసరం ఉందని పర్యావరణ వేత్తలు సూచిస్తున్నారు.









# పక్షులకు ఇతర చిన్న జీవులకు నీటిని అందుబాటులో ఉంచుదాం

**ఏయూ న్యూస్, మే:** జీవులకునీటిని అందుబాటులో ఉంచుదాం చిరుధాన్యాలను ఆహారం కోసం అందుబాటులో ఉంచుదాం అని ఆంధ్రయూనివర్సిటీ సోషల్ వర్కు విభాగం హెడ్ డాక్టర్ ఎస్. హరనాధ్ పిలుపు నిచ్చారు. ఈమేరకు పై గ్రీన్ క్లైమేట్‌ఎన్జీవోతో సంయుక్తంగా ఒకకార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ వేసవివేడిని విపరీతంగాఉన్నందున, మానవాళి కోసంఅందరూ చలివేంద్రాలు ఏర్పాటు చేసిమంచి నీరుమజ్జిగ పంపిణీ చేస్తున్నారు. అయితే పక్షుకు ఇతర జీవులకు నీరు అందుబాటులో లేకపోవడం వల్లవడదెబ్బకు మృత్యువాత పడుతున్నాయి దీనినిదృష్టి లోనికి తీసుకొని విశాఖ మహా నగరంలో గ్రీన్‌క్లైమేట్ సంస్థ 10,000 పిచ్చు కగూళ్ళు మంచి నీరుఆహారం కోసం 20,000 మట్టిపాత్రలు ఏర్పాటుచేస్తోంది. కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలు పంచుకోవాలని కోరుతున్నారు. సోషల్ వర్కు విభాగం హెడ్ డాక్టర్ ఎస్ పరనాద్ మాట్లాడుతూ గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోకూడా పక్షుల రక్షకు ప్రజల్లో అవగాహన కల్పించాల్సిఉందన్నారు. నీరు పెట్టేందుకు పక్షలకోసం గూళ్ళు ఏర్పాటు చేసేందుకుతాము కృషి చేస్తున్నామన్నారు. ప్రతిఒక్కరూ పక్షులకు నీరు అందుబాటులో ఉంచాలని ఆయనకోరారు. ప్రతి విద్యార్థి తమ ఇళ్లవద్ద పక్షులకు నీరు నీరుఆహారం అందుబాటులో ఉంచాలని, ప్రధానంగా ఇంటిపిచ్చుకలు గూళ్లు పెట్టుకునేందుకు మట్టి గూళ్ళు సరఫరాచేస్తుందని విద్యార్థులు ఈపిచ్చుకగూళ్ళు వర్షం పడనిచోటపిచ్చుకలకు రక్షణగా ఉండేచోట ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రీన్ క్లైమేట్ వ్యవస్థాపక కార్యదర్శి జె.వి.రత్నం, సోషల్ వర్కు విభాగం ఫ్యాకల్టీ డాక్టర్ అబ్రహం, స్కాలర్స్ లువిద్యార్థులు పాల్గొన్నారు.







# డిజిటల్ పాపులేషన్ క్లాక్ ఆవిష్కరణ

**ఏయూ న్యూస్, మే:** ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మరో సరికొత్త మైలురాయి ఆవిష్కృతమైంది. ఏయూ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్, భారత ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఏయూలో డిజిటల్ పాపులేషన్ క్లాక్ ను ఆవిష్కరించాయి. దేశ, రాష్ట్ర జనాభా రోజువారి పెరుగుదలను ప్రతిభంబించేలా దశాబ్దాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయం పాపులేషన్ సెంటర్ లో ప్రత్యేక బోర్డును అందుబాటులో ఉంది. అయితే దీనికి అదనంగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డిజిటల్ పాపులేషన్ క్లాక్ ను ప్రస్తుతం అందుబాటులోకి తెచ్చారు. భారత ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ డైరెక్టర్ జనరల్ (స్టాట్స్) ఎస్ ఆర్ మీనా, ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి లు ఈ డిజిటల్ క్లాక్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీ ఎస్ఆర్ మీనా మాట్లాడుతూ విద్యార్థులు పరిశోధకులతో పాటు సామాన్యులకు దేశ జనాభా పెరుగుదల పై అవగాహన కల్పించేందుకు ఈ డిజిటల్ క్లాక్ సేవలను ప్రారంభించినట్లు తెలిపారు. నిత్యం ఈ డిజిటల్ క్లాక్ ద్వారా దేశ జనాభా పెరుగుదల సంఖ్య, గ్రోత్ రేట్ ను ప్రతి 10 సెకన్లకు ఒకసారి ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ డిజిటల్ క్లాక్ సేవలు విద్యార్థులకు పరిశోధనలకు ఉపయుక్తంగా ఉంటాయన్నారు. ఏయూ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ద్వారా మంత్రిత్వ శాఖకు అందుతున్న సేవలు సంతృప్తికరంగా ఉన్నాయన్నారు. రాబోయే రోజుల్లో ఏయూ సెంటర్ కు మరిన్ని ప్రాజెక్టులతో అందించడంతో పాటు సెంటర్ ఎంప్లాయిబులిటీని పెంచనున్నట్లు మీనా వెల్లడించారు. ఏయూ వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి



మాట్లాడుతూ ఏయూ ని ఆనుకుని ఉన్న ప్రధాన రోడ్డులో ఈ డిజిటల్ క్లాక్ ను అందుబాటులోకి తేవడం శుభ పరిణామం అన్నారు. 1977 నుంచి ఏయూ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ద్వారా సమాజానికి విలువైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఎంతోమంది ప్రసిద్ధ సంఖ్యాశాస్త్ర నిపుణులను ఈ విభాగం దేశానికి అందించడం జరిగిందన్నారు. ఇటీవల ఈ విభాగానికి చెందిన ఆచార్య సి ఆర్ రావుకు నోబుల్ కు సమానమైన అవార్డు లభించినట్లు తెలిపారు. ఈ విభాగానికి ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా విద్యార్థులకు సీట్లను రెట్టింపు చేసినట్లు తెలిపారు. ఈ సెంటర్ ద్వారా మరిన్ని పరిశోధనలు చేసేందుకు సమాజానికి అవసరమైన సేవలు అందించేందుకు భారత ఆరోగ్య, కుటుంబ సంక్షేమం మంత్రిత్వ శాఖ మరింత సహకారం అందించాలన్నారు. దీంతో పాటు సెంటర్ ఎంప్లాయిబులిటీని పెంచడంతో పాటు అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్ క్యాడర్ ఉద్యోగాల కల్పనకు కృషి చేయాలని వీసీ కోరారు. అనంతరం స్టాటస్టిక్స్ విభాగ ఆవరణంలో మొక్కలు నాటారు. విభాగంలో నూతనంగా అందుబాటులోకి తెచ్చిన ఆర్ఓ ప్లాంట్‌ను రిజిస్ట్రార్ కృష్ణమోహన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కే సమత, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణమోహన్, ఏయూ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య శ్రీనివాసరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య రాజేంద్రప్రసాద్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య నరసింహారావు, ఏయూ పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ గౌరవ సంచాలకుడు ఆచార్య మునిస్వామి, ఆచార్య షారోని రాజు, ఆచార్య శోభ శ్రీ, ఆచార్య చల్లా రామకృష్ణ, ఆచార్య రమేష్ బాబు, ఆచార్య రవీంద్రబాబు, ఆచార్య వీర్రాజు, ఆచారి హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.






## హైదరాబాద్‌లో యు.ఎస్ కాన్సులేట్ జనరల్ నూతన కార్యాలయం ప్రారంబోత్సవం లో పాల్గోన్న వీసీ ఆచార్య ప్రసాదరెడ్డి



ఏయూన్యూస్,మే: యునైటెడ్ స్టేట్స్ (యు.ఎస్) ఆఫ్ అమెరికా స్వాతంత్ర్యం సాదించి 247 వ వార్షికోత్సవం పురస్కరించుకుని యు.ఎస్. కాన్సులేట్ జనరల్ నూతన కార్యాలయం ను హైదరాబాద్ లో ప్రారంబోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పీవీజీడీ ప్రసాదరెడ్డి పాల్గొని కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్ కు అభినందనలు తెలిపారు. ఏయూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.



# కాగ్నిటివ్ బిహేవియర్ థెరఫి సదస్సు

## ప్రారంభించిన ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి



ఏయూన్యూస్,మే:ఆంధ్రవిశ్వవిద్యాలయం సైకాలజీ విభాగంలో కాగ్నిటివ్ బిహేవియర్ థెరఫి అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్‌ను ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి ప్రారంభించారు. శనివారం ఉదయం సైకాలజీ విభాగంలో జరిగిన సదస్సులో మాట్లాడుతూ సంతోషం మనిషి చేతల్లోనే ఉంటుందని, సమస్య ఉత్పన్నం అయినపుడు చికిత్స చేయడం కంటే సమస్య ఎదురవ కుండా చూడటం ప్రధానమన్నారు. ఈ దిశగా పాఠశాల స్థాయి నుంచి చిన్నారులను సిద్దం చేయాలన్నారు.మానసిక నిపుణులు దీనికి అసవరమైన శిక్షణ కల్పించాలని సూచించారు. తద్వారా మంచి పౌరులను తీర్చిదిద్దడం, మానవ ఆనందం, ఆరోగ్యం సంరక్షించడం సాధ్యపడుతుందన్నారు. ఇతరులతో పోల్చుకుంటూ మనం మన సంతోషాన్ని కోల్పోతున్నామన్నారు. సంతోషానికి అంతర్గత ప్రేరణే ప్రధానమన్నారు. చిన్న కుటుంబాల తో సంతోషం కొంత తగ్గిపోతోందన్నారు.సదస్సు కన్వీనర్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు మాట్లాడుతూ ఒత్తిడి కారణంగా బి.పి, షుగర్ వంటి వ్యాధులు పెరిగిపోతున్నాయన్నారు. మంచి మానవ సంబంధాలను కలిగి ఉండటం ఎంతో ప్రధానమన్నారు. వైద్యంతో పాటు కాగ్నిటివ్ బిహేవియర్ థెరపి అందిస్తే మంచి ఫలితాలు సాధ్యపడతాయన్నారు.సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు మానసిక సమస్యలు ఉత్పన్నం అయినపుడు చికిత్సకు వెళ్లడానికి వెనుకంజ వేయడం సరికాదన్నారు. మంచిగా ఆలోచించడం, మంచిగా పనిచేయడం సంతోషాన్ని ఇస్తుందన్నారు. మానసిక సమస్యలను దూరం చేయడానికి యోగా ఒక సాధనంగా పనిచేస్తుందన్నారు. నిపుణుల ప్రసంగాలు ఎంతో ఉపయుక్తగా నిలుస్తాయన్నారు. ఎన్ఆర్ఐ మెడికల్ కళాశాల విభాగాధిపతి డాక్టర్ సి.రాధాకాంత్ మాట్లాడుతూ నేడు టెలి సైక్రియార్టీ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఆలోచనలు, మనస్సు, ప్రవర్తన సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ మానసిక ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రామి రెడ్డి తదితరులు ప్రసంగించారు. వివిధ ప్రాంతాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు.





Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Chief Editor Prof K.Samatha,Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy, Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham, Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422